# సీఎం కేసీఆర్‌తోనే ప్రజాసంక్షేమ పాలన

**సంక్షేమ పథకాలకు ఆకర్షితులై**
**బీఆర్‌ఎస్‌లో చేరికలు**
**ఎమ్మెల్యే కాలె యాదయ్య**
**టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి స్థల పరిశీలన**

చేవెళ్లటౌన్, అక్టోబర్ 5 : బీఆర్‌ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని జాలగూడ, అల్లవాడ గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన 50 మందికి పైగా కార్యకర్తలు


పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే యాదయ్య

ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను ప్రభుత్వం అందిస్తున్నది. ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు ప్రసాద్, చందు, నరేందర్, రాజు, కుమార్ ఉన్నారు.

**టీటీడీ కల్యాణ మండపం ఏర్పాటుకు స్థల పరిశీలన**

చేవెళ్ల మండల కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో టీటీడీ కల్యాణ మండప నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకులతో కలిసి స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ టీటీడీ కల్యాణ మండపాల కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి, జడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి, సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ జంగారెడ్డి, దేవాలయ డీఈ, నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, గని, ఆగిరెడ్డి, గుడిపల్లి శ్రీకాంత్‌రెడ్డి, నరేందర్‌గౌడ్ ఉన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పలుపార్టీల నాయకులు

# పేదల ఆర్థికాభివృద్ధే సర్కార్ ధ్యేయం

**సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు**
**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5 : బీఆర్‌ఎస్‌తోనే గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులతో పాటు కాంగ్రెస్‌పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు ఎంపీపీ కృపేశ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు కోట్లాది రూపాయలు కేటాయించి పేదప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందటం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు చింతాకుల ప్రభాకర్ గౌడ్, శివకుమార్, పి.మల్లేశ్, పి.పెంటయ్య, మహేందర్, సిద్ద గౌని బాలరాజుతో పాటు పలువురు గౌడ సంఘం నాయకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు గొరిగె రమేశ్, ఉపసర్పంచ్ భగీరథ్, మహిళా అధ్యక్షురాలు మాధవి, గ్రామస్తులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ సంక్షేమ పథకాలు

**పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**

పరిగి, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. గురువారం పరిగిలో పూడూరు మండలం సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన గోరెంక గోపాల్, గోరెంక మల్లేశ్, తిరుమలయ్య, రామచెంద్రి, శ్రీనివాస్, మరాఠి రాములు, మరాఠి అంజయ్య, మాదారం జంగయ్య, సాయన్నతోపాటు 40 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. దోమ మండలం కుమ్మరికుంటతండా, చామనగడ్డ తండాకు చెందిన వార్డు సభ్యుడు కేతావత్ హరి, రాంసింగ్, సహబాయి, బుజ్జీబాయి, సోమ్లా, వెంకటేశ్, శ్రీను, తుల్జీబాయి, రాహుల్‌తోపాటు 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి బీఆర్‌ఎస్ విజయఢంకా మోగిస్తుందని అన్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని, సబ్బండ వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్‌కు బాసటగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ జడ్పీటీసీ కొప్పుల నాగారెడ్డి, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, దోమ వైస్ ఎంపీపీ మల్లేశం, సోమన్‌గుర్తి సర్పంచ్ భాస్కర్, బీఆర్‌ఎస్ నాయకుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దోమ మండలం కుమ్మరికుంటతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

# సరికొత్త హంగులతో కడ్తాల్ పోలీస్‌స్టేషన్

**రేపు ప్రారంభించనున్న హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**
**అత్యాధునిక హంగులతో భవన నిర్మాణం**
**విశాల గదులు,**
**అన్ని రకాల వసతులు, సదుపాయాలు**

కడ్తాల్, అక్టోబర్ 5: కడ్తాల్ మండలం దినదినాభివృద్ధి చెందుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం 2016లో కొత్త మండలాలను ఏర్పాటు చేసింది. అంతకుముందు ఆమనగల్లు మండలంలో ఉన్న కడ్తాల్ గ్రామాన్ని ప్రభుత్వం కడ్తాల్ మండల కేంద్రంగా ప్రకటించింది. ఆమనగల్లు మండలం నుంచి 8 గ్రామాలు, తలకొండపల్లి మండలంలోని 4 గ్రామాలతో కడ్తాల్ నూతన మండలంగా ఏర్పాటైంది. అనంతరం ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో 24 గ్రామ పంచాయతీలుగా మండలం కొనసాగుతున్నది. మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ భవనం లేకపోవడంతో రైతు భవనంలో అరకొర సౌకర్యాలతో పోలీస్‌స్టేషన్ కార్యాకలాపాలు నడిచాయి.



పోలీస్‌స్టేషన్ భవనం

**రూ.1.50 కోట్లతో భవన నిర్మాణం..**

మండల కేంద్రంలో నూతన భవనానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు స్థానిక ప్రజా ప్రతినిధులు విన్నవించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ భవనాన్ని నిర్మించేందుకు, కడ్తాల్ పట్టణంలోని ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సిటీ ఎండీ శేషగిరిరావు సీఎస్ఆర్ నిధులు రూ.1.50 కోట్లతో భవనాన్ని నిర్మించారు. ప్రభుత్వం 30 గుంటల భూమిని కేటాయించింది. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగాయి. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ హరిశంకర్‌గౌడ్, గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన ఉపేందర్ భవన నిర్మాణ పనులను నిత్యం పర్యవేక్షించారు. పోలీస్‌స్టేషన్ సరికొత్త హంగులతో, సీఐ, ఎస్ఐకి ప్రత్యేక గదులు, కంప్యూటర్ రికార్డులు, వాహనాల పార్కింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, విశ్రాంతి, కౌన్సిలింగ్, వెయిటింగ్, రైటర్స్ గదులు, నిందితులకు ప్రత్యేక లాకప్‌లు, రిసెప్షన్, అన్ని రకాల వసతులు, సదుపాయాలతో పోలీస్‌స్టేషన్ నిర్మాణం పూర్తయ్యింది.

**మండలానికి కొత్తశోభ**

మండల కేంద్రంలో చేపట్టిన పోలీస్‌స్టేషన్ భవనం అన్ని రకాల సౌకర్యాలు, అత్యాధునిక హంగులతో పూర్తయ్యింది. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆదేశాల మేరకు శనివారం భవనాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. పోలీస్‌స్టేషన్ ప్రారంభంతో కడ్తాల్ మండలానికి కొత్తశోభ సంతరించుకోనున్నది. పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, డీజీపీ అంజనీ కుమార్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్‌రవీంద్ర, డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ రంగస్వామి హాజరుకానున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి..**




మండల కేంద్రంలో సరికొత్త హంగులతో పోలీస్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సూచనలు, సలహాల మేరకు పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యాయి. భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యేతో పాటు పోలీస్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. సరికొత్తగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనంతో కడ్తాల్‌కి కొత్త శోభ సంతరించుకోనున్నది. శనివారం పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

**-హరిశంకర్‌గౌడ్, ఎస్ఐ, కడ్తాల్ మండలం.**

## సీఎం కేసీఆర్‌కు
# ప్రజల్లో ఆదరణ

**మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి**
**బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు**

నందిగామ, అక్టోబర్ 5 : బీఆర్‌ఎస్ పార్టీనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మహబుబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నందిగామ మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సుధాకర్‌గౌడ్, అన్వర్, సాజిద్, మొగిలిగిద్ద గుట్ట రాజు, జగదీష్‌లతో పాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీకి తీరుగులేదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.


బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారితో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్